# రెండోవైపు

## — విహారి...

**ఆ రోజు నాకు బాగా గుర్తు. మేము తొమ్మిదో తరగతిలో వున్నాం. వినాయక చవితి ఇంకో రెండు రోజులుంది. ఆ రాత్రి — ఊళ్లో జనమంతా రాఘవ వాళ్ల ఇంటిముందే ఉన్నారు. పెద్ద పంచాయతీ, గొడవ.**

న్యూఢిల్లీ.

డిసెంబర్ 31. ఆదివారం. మధ్యాహ్నం 2 గంటలు.

భోజనం చేసివచ్చి హోటల్ ముందు నిలబడ్డాను హన్స్ ప్లాజా. నా మకాం కూడా అక్కడే. జనవరి ఒకటి నుంచీ ఒక సెమినార్‌లో పాల్గొనేందుకు వచ్చాను. ఏర్పాట్లన్నీ ఆఫీస్ వారివే కావడంతో వసతి, భోజనం అదే హోటల్లో కుదిరినై.

తలకి మఫ్లర్ చుట్టుకున్నాను. స్వెట్టర్ కాలర్‌ని సర్దుకున్నాను.

చలి వణికిస్తోంది. నీలంగా, పొరలు పొరలుగా, దట్టంగా మంచు. తెరలుతెరలుగా చల్లటి గాలి. పలచ పలచగా వుంది జన సంచారం. వార్ధక్యంతో ముడతలుపడ్డ చర్మంలా — దూరంగా రోడ్డు. జలతారు మేలి ముసుగులోని ముగ్ధ మోములా భవనాలు. పగలే చీకట్లు కమ్మిన చిత్రమైన వాతావరణం. ఢిల్లీలో శీతాకాలం నాకు ఇదే మొదటి అనుభవం. టాక్సీని పిలిచి ఎక్కి కూర్చున్నాను. కరోల్‌బాగ్‌లో దిగి, మిశ్రా ఇంటికి వెళ్లాను. ఢిల్లీలో మా కంపెనీ బ్రాంచికి మేనేజర్ మిశ్రా. కాఫీ ఫలహారాలతోపాటు ఆఫీస్ వ్యవహారాల్ని కూడా సేవించి బయటపడ్డాను.

నాలుగున్నరైంది. నడక మొదలెట్టాను. ఇలాంటి చల్లటి వాతావరణంలో నడవడం నాకెంతో ఇష్టం. దానికి తోడు — ఇలాంటి మహానగరాల్లో షాపుల్ని, జనాన్నీ, వారి జీవనాన్నీ, వేషభాషల్నీ పరిశీలిస్తూ, వీలైతే ఒకరిద్దరితో మాట్లాడుతూ తిరగడం నా అలవాటు. అందుకనే, మిశ్రా నాతో వస్తానన్నా రానీయలేదు.

అక్కడక్కడా ఆగుతూ, పాంచ్‌కుయా మార్గ్‌లో ఫర్నిచర్ షాపులు చూసుకుంటూ కన్నాట్‌ప్లేస్‌కి వచ్చాను. పాలికాబజార్‌లో కొంతసేపు తిరిగేను. మా మనవడికి ఆట వస్తువులూ, ఇద్దరు మేనకోడళ్లకీ సల్వార్ కమీజ్‌లూ, మా చిన్నబ్బాయికొక బ్లేజరూ కొనడం అయింది. పాలికాబజార్ నుంచీ బయటికి వచ్చి రోడ్డు దాటాను. జీవన్ భారతి భవనాన్ని చూసి మలుపు తిరిగి జనపథ్ కి వచ్చాను. మా ఇంట్లో ముందు హాల్లోకి ఒక చిన్న తివాచీని తెమ్మని మాయావిడ చెప్పిన విషయం గుర్తుకొచ్చింది. అంగళ్లని చూస్తూ నడవ సాగాను. పేవ్‌మెంట్‌ని ఆనుకునే షాపులు. విదేశీయుల్ని ఆకర్షించే హస్తకళా వస్తువులూ, దుస్తులూ ఉన్న దుకాణాలే ఎక్కువ. ఆ తర్వాత చాలా రోడ్లు తిరిగాను. నడుస్తున్న వాణ్ణి ఠక్కున ఆగిపోయాను. ఎదురుగా తివాచీలూ, దర్దర్‌ల దొంతర! చిన్నతివాచీ కావాలని షాప్ అతన్ని అడిగాను.

"గాయత్రీ — ఈయనకి తివాచీ కావాలిట చూపించు" తెలుగులో చెప్పాడు అతను.

"మీరు తెలుగువాళ్లా?" అడిగాను, ఆశ్చర్యంతో సంతోషంతో.

"అవును" అని "ఎక్కణ్ణుంచి వచ్చారు మీరు" ప్రశ్నించాడు.

సమాధానం చెప్తూ అతన్ని పరీక్షగా తేరిపార చూశాను.

"నువ్వు... నువ్వు... రాఘవ కదూ?" అప్రయత్నంగా నా నోటిలోనుంచి వెలువడినై ఈ మాటలు.

అతనూ నన్నిప్పుడు పరీక్షగా చూశాడు. "అరే — మూర్తి — నువ్వా?" అంటూ నా చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు ఆప్యాయంగా స్టూలు మీద కూర్చోబెట్టాడు.

ఆ తర్వాత కుశల ప్రశ్నలూ, పరామర్శలూ సాగినై. గాయత్రికి నా గురించి చెప్పాడు, ఒక్క ముక్కలో — 'బాల్యమిత్రులం' అంటూ. "గాయత్రి మా పెద్దమ్మాయి. బి.ఏ. అయింది" అని నాకూ ఆమెని పరిచయం చేశాడు.

టీ వచ్చింది. టీ తాగుతూ ఆ షాపుని వివరంగా చూశాను. అంతా కలిపి ఒక మంచం పెట్టు జాగా. కొట్టునిండా వస్తువులు. సరుకంతా భారీగా క్రిక్కిరిసి ఉంది. పొడవుగా మూడు స్టూల్స్ పట్టే నడవా. దాని ముందు డెకలామ్‌తో సన్నని టేబుల్. దాని వెనగ్గా రాఘవ కూర్చునేందుకు కుర్చీ. గోడలకి అల్యూమినియం ర్యాక్‌లు బిగించేసి ఉన్నాయి. వాటినిండా అమ్మకానికి పెట్టిన వివిధ వస్తు సంభారం.

టీ పూర్తి చేసి, స్టూల్‌ని పక్కకి లాక్కుని కూర్చున్నాను.

కొనుగోలుదారులు రాసాగారు. రాఘవా, గాయత్రీ ఇద్దరూ అమ్మకంలో నిమగ్నమయ్యారు.

గాయత్రికేసి చూశాను. చాలా చలాకీ పిల్ల. ఉత్సాహంగా హిందీలో, ఇంగ్లీష్‌లో చక్కని ఉచ్చారణతో అనర్గళంగా మాట్లాడుతోంది. చక్రాల్లాంటి కళ్లు తిప్పుతూ, అందమైన చిరునవ్వుతో వస్తువుల నాణ్యత గురించి వివరిస్తోంది. సెలయేటి గలగల స్ఫురించింది నాకు. ఆమెకి పాతికేళ్లు ఉంటాయనిపించింది. పచ్చటి శరీర ఛాయ. అందమైన కన్నుముక్కు తీరు. ఉంగరాల జుట్టు. వదులుగా జడ. పంజాబీ డ్రెస్ పైన పూర్తి చేతుల స్వెట్టర్. మెళ్ళో సన్నని బంగారు గొలుసు. మధ్య మధ్య ఆ గొలుసుతో ఆడుకుంటూ ఆమె మాట్లాడే తీరు విలక్షణంగా వుంది. నలుగురైదుగురు అమ్మాయిలు గాయత్రి నవ్వుతో శ్రుతి కలిపి ఏదో మాట్లాడుతున్నారు. వాళ్ల చేతుల్లో ఇత్తడి బవల్స్ వాల్ ప్లేట్స్, ద్వారాలకి వ్రేలాడదీసే పూసల దండలు వున్నై. ధరలు అడిగారు. గాయత్రి విడివిడిగా వివరంగా చెప్పింది. క్షణాల్లో ఆ నలుగురి ముఖ కవళికలు మారినై. బేరం చేశారు. కుదరలేదు. బయటికి నడిచారు.


వెళ్తూ వెళ్తూ చాలా కోపంగా, కసిగా వాళ్లల్లో వాళ్లు తిట్టుకుంటున్నారు. నాకు కొన్ని మాటలు వినిపించినై. ఆ భాష కన్నడం కావడం, నాకు కన్నడం వచ్చి ఉండటం యాదృచ్ఛికం. "ఇంత దురాశ పనికిరాదు. నాలుగురెట్లు ఎక్కువ. దారుణం. దోపిడీ."

ఒకమ్మాయి మరింత ఉద్రేకంతో శపిస్తోంది. "ఛః పాపపు సంపాదనతో చివరికి వీళ్లంతా అడ్డమైన రోగాలతో ఛస్తారు."

నాకు మనస్సు కలుక్కుమంది. రాఘవకేసి పరికించాను. పూర్తిగా బట్టతల. అస్తవ్యస్తంగా దర్భపరకల్లా నిలిచిన నాలుగు వెంట్రుకలు తెల్లబడి వున్నై. పచ్చబడిన పళ్లు. గుంతలు పడిన దవడలు. లోతుకుపోయిన కళ్లు. ఆ కళ్ల క్రింద నల్ల చారలు. తెల్ల పైజమా లాల్చీ. లాల్చీపైన వేస్ట్ కోట్. వాటిలోపల్నుంచీ ఉబికి వచ్చిన బొజ్జ!

కొట్లో రద్దీ ఎక్కువైంది. పేపరు చూస్తూ కూర్చున్నాను. ఉన్నట్టుండి ఏవో మాటలు గట్టిగా వినిపడితే — అటు చూశాను.

రాఘవతో ఎవరో వాదులాడుతున్నారు. సారాంశం గ్రహించాను. బేరమాడిన పెద్దమనిషితో 'క్యా దిమాక్ ఖరాబ్ హువా?' అని ఏదో గొణిగాడట రాఘవ. అతను — వెనుకా ముందు ఏడేడు తరాలూ కలిపి ఏదో మాట్లాడుతున్నాడు. "అరె... ఛల్... ఛల్..." అని జబర్దస్తీగా సమాధానం చెప్తున్నాడు రాఘవ. అతను



బయటకి నడిచాడు.

ఉక్రోషంతో ఉడికిపోతూ "సూపర్ బజార్లో రెండు వందలు చెప్పిన ఆర్టికల్‌కి నాలుగొందల పాతిక చెప్తున్నాడు. డర్టీ ఫెలోస్, వీళ్లందరినీ నడిబజార్లో నిలబెట్టి కాల్చేయాలి. డబ్బా చిల్లపెంకులా? కళ్లుపోయి ఛస్తారు ముండాకొడుకులు. లేదా ఏ రాడీగ్యాంగో దోచుకుపోతారు" అనుకుంటూ వెళ్లిపోయాడు.

నాకు మనసంతా కలచినట్లయింది. ముళ్లమీద కూర్చున్నట్లు అనిపించింది. "ఇది రోజూ ఉండే భాగోతమే. టీ తాగుతావా?" అని నవ్వుతూ అడిగేడు రాఘువ. వద్దన్నాను. "ఆ తిట్లన్నీ మాకు దీవెనలే" అని "జేబులో డబ్బులుండవ్ అసలు. వెధవ ఎంక్వయిరీలు చేస్తూ, రేటు చెప్పంగానే గుడ్లు తేలేస్తారు" అన్నాడు.

నేను టైమ్ చూసుకున్నాను. ఐదూ ఇరవై.

"నువ్ హోటల్‌కి వెళ్లి వచ్చెయ్ మా ఇంటికి వెళ్దాం. రేపు ఉదయం తిరిగిరావచ్చు."

రాఘవకు నేనేదో చెప్పబోయాను. "అరె భాయ్, కుంటిసాకులేమీ చెప్పకు. లేదా ఓ పనిచెయ్.. ఇదిగో అడ్రస్. మద్రాస్ కేఫ్ వెనకాలేబస్. 854 నెంబర్ పట్టుకో. జనక్‌పురి సి.బ్లాక్స్ అని అడుగు. అక్కడ దిగితే చాలా దగ్గర" అని విజిటింగ్ కార్డ్ చేతిలో పెట్టాడు.

నేను లేచి బయటికి వచ్చేశాను ఇద్దరికీ చెప్పి.

రూమ్ కొచ్చి పడుకున్నాను. రాఘవ గురించిన ఆలోచనలు నన్ను చుట్టుముట్టినై.

మావి పక్క పక్కన ఇళ్లు. మా అమ్మ రాఘవ వాళ్ల అమ్మా తల్లీ తోడుగా ఉండేవాళ్లు. మేమిద్దరం ఒకే స్కూలు పిల్లలం. ఒకే జట్టు వాళ్లం.

ఆ రోజు నాకు బాగా గుర్తు. మేము తొమ్మిదో తరగతిలో వున్నాం. వినాయక చవితి ఇంకో రెండు రోజులుంది. ఆ రాత్రి – ఊళ్లో జనమంతా రాఘవ వాళ్ల ఇంటిముందే ఉన్నారు. పెద్ద పంచాయితీ, గొడవ. జరిగిందేమిటంటే— పక్కవాళ్ల దొడ్లో కొబ్బరి గెలలు దించి అప్పటికప్పుడే ఎవరికో అమ్మేశాడు రాఘవ. విషయం బయటపడింది. యాగీ మొదలైంది.

రాఘవ తండ్రి రాక్షసుడే అయిపోయాడు. వాణ్ణి చితకబాదాడు.

మర్నాడు లేచి చూస్తే— రాఘవ లేడు. అంతే – మళ్లీ ఇన్నేళ్లకి ఇక్కడ ఇలా కనిపించాడు. రాఘవ తండ్రి చనిపోవడం, ఆ తర్వాత వాళ్లమ్మ తన అన్న దగ్గరికి వెళ్లిపోవడం మాత్రం నాకు తెలుసు.

పాఠకుల కోసం సరికొత్త ఫీచర్

# ఆంధ్రభూమి

సచిత్రవారపత్రిక

## మీ జోకులకి
## మా కార్టూన్‌లు!

* మీరు జోక్స్ వేస్తుంటారా? రాస్తుంటారా? అదేదో మాకు పంపిస్తే ఆ జోక్‌ని ఒక చక్కని కార్టూన్‌తో ప్రచురిస్తాం.
* మీరు కార్టూన్స్ వెయ్యనవసరంలేదు. జోక్ వేస్తే చాలు.
* కార్టూనిస్టు పేరుతోపాటు మీ పేరూ జోడిస్తాము.
* అయితే జోకు చాట భారతంలా వుండకూడదు. షార్ప్‌గా చిన్నదిగా వుండాలి.
* ఇక పారితోషికమంటారా? సగంవాటా జోకిస్టుదే!
* మరి వెంటనే ఎందుకు ప్రయత్నించకూడదు? అన్నట్టు ఈ జోక్స్ అన్నీ కార్డుమీదనే రాయాలి.

కార్డులు పంపించడానికి అడ్రసు మామూలే: ఎడిటర్, కార్టూన్ జోక్స్, ఆంధ్రభూమి సచిత్ర వారపత్రిక, 36–సరోజినీదేవి రోడ్, సికిందరాబాదు – 500 003.



అబద్ధం

"ఆ రమేష్ ఎప్పుడూ అబద్ధాలే చెప్తాడు. ఎందుకనీ?"

"నిజం నిప్పులాంటిదంటారని అతని భయం. నిజం చెప్పాలంటే"

"అదేంటే, భయమెందుకు?"

"అతడు పనిచేసేది మరి పెట్రోల్ బంకులోకదా."

—శ్రీనివాస్ పి. (వరంగల్)

ఆలోచనల్లోనే కునుకు పట్టింది!

* * *


రాఘవ ఇల్లు చేరడమేమీ కష్టం కాలేదు. గేటు తీయగానే చక్కటి పూలతోట. అది దాటి నడిస్తే నాలుగడుగుల్లో పోర్టికో. దాన్ని ఆనుకుని చిన్న వరండా, సింహద్వారం. కాలింగ్ బెల్ శబ్దానికి గాయత్రే వచ్చి తలుపు తీసింది. "ఆవో – భాయ్" అంటూ ఎదురువచ్చాడు రాఘవ.

హాల్లో కూర్చున్నాం. పెద్ద హాలు. తీర్చిదిద్దినట్లు వస్తువులన్నీ చక్కగా అమర్చి ఉన్నై. టీవీ, సోఫాలు, ఓ పక్కన డైనింగ్ టేబుల్, ఆరు కుర్చీలు; దాన్ని ఆనుకుని బుక్ షెల్ఫ్, షోకేస్; దాని మీద స్టీరియో డెక్; గోడలకి చక్కటి వర్ణ చిత్రాలు. వాళ్ల కళాభిజ్ఞతని తెలుపుతూ హాలు మధ్యగా అందమైన చాండ్లియర్ వేలాడుతోంది.

జ్యూస్ తాగుతుండగా కుటుంబ సభ్యుల్ని అందర్నీ పరిచయం చేశాడు రాఘవ. అతని తల్లి అతని దగ్గరికి చేరింది. భార్యా, నలుగురు ఆడపిల్లలూ – అంతా కలుపుగోలు మనుషులు. అక్కడే కూర్చున్నారు. రాఘవ తల్లి పాత సంగతుల్నీ, జనాన్నీ – నా ముందు నెమరువేసుకుంది.

ఆ తర్వాత ఇల్లంతా చూపించాడు. తను చేసిన ప్రస్థానం గురించీ వివరంగా చెప్పాడు. ఎవరెవరు ఎలా ఎలా సాయపడ్డారో, తాను వ్యాపారంలో ఇంత గడించడానికి ఎంత కష్టపడ్డాడో – అన్నీ వివరించాడు.

భోజనాలకి కూర్చున్నాం. "నీకు తెలీని నా కథని విన్నావ్ కదా. ఇప్పుడు నీ గురించి నువ్ ఆలోచించుకో మూర్తీ. పెద్ద ఆఫీసరువైనావు. బాగానే వుంది. కానీ, నీ ఆర్థిక పరిస్థితిలో ఏ మార్పూ లేదు కదా. కనీసం ఉండటానికి గూడు కూడా ఏర్పాటుచేసుకోలేకపోయానని చెప్తున్నావ్ గదా. పల్లెలో ఇల్లు ఉన్నా లేనట్లే. దాన్ని మీ బాబాయిలు నీకు మిగల్చరు గదా. మరి ఎందుకొచ్చిన చదువులూ, ఉద్యోగాలూ అంటావ్. నా విషయమే చూడు. చదువు లేకుండా వ్యాపారంలో దిగబట్టే గదా, ఇవాళ ఇంతవాణ్ణి కాగలిగాను. నిజమేనంటావా?"



వార్త

"ఈ ఇన్ ముక్క నోట్లో వేసుకోండి ముందు"

"ఎందుకే?"

"మీకో వార్త చెప్పాలి"

"వేసుకున్నా చెప్పేదు..."

"మీ తాతగారు పోయారు. చావుకబురు చల్లగా చెప్పాలంటార నీ..."

—వై.మురహరరావు (నంద్యాల

రాఘవ ఒకింత గర్వంగా చెప్పుకుపోతున్నాడు.

గాయత్రి మధ్యలో కల్పించుకుంటూ అంది "పరేలే . నీ వ్యాపార దక్షతా, ప్రతాపమూ ఏకరువు పెట్టి బోర్ కొట్టకు అంకుల్‌కి."

"ఒక్క మాట నిజం మూర్తీ. ఎదుటివాళ్లే ఎక్స్‌ప్లాయిట్ చేయగల కెపాసిటీ మనకుంటే చాలు — వ్యాపారంలో విజయం సాధించినట్లే. వీలో ఆ తెలివితేట లు ఉంటే వాడి ఏడుపు వాడు ఏడుస్తూనే ఉంటాడు, మనకు పైసలు చెల్లించిపోతాడు. వ్యాపారం లో రిస్కూ ఎక్కువే. అందుకనే సాధ్యమైనంత ఎక్కువ లాభాన్ని గడించడమే ధ్యేయంగా ఉండాలి. అప్పుడే అన్ని నష్టాలు తట్టుకోగలం."

రెండో అమ్మాయి — సరళ — అన్నది. "డాడీ. నీ పోకడ చూస్తే అంకుల్‌ని కూడా బుట్టలో వేసేట్టున్నావ్ . అక్క చెప్పింది — అసలాయన తివాచీ కోసం మన షాప్‌లో కొచ్చాడని!"

అందరమూ నవ్వుకున్నాం. భోజనాలు అయినై. టీవీలో కార్యక్రమాల మీద జోక్‌లు వేశారు పిల్లలు. మరో కొద్దిసేపు సరదాగా గడిచింది. రాఘవ తల్లి, భార్యకూడా భోజనం ముగించారు.

నేను ఏదో మేగజైన్ తిరగేస్తూ కూర్చున్నాను. పిల్లలు ఒక్కొక్కరే లోపలికి వెళ్లిపోయారు. మౌనంగా కొద్దిసేపు గడిచింది. రాఘవ కూడా లేచాడు. "అమ్మ ఇక్కడే ఈ సోఫా వాల్చుకుని పడుకుంటుంది. అదిగో — ఆ గదిలో పడుకో నువ్" అంటూ రూమ్‌కేసి చూపించాడు. అలాగే అన్నట్లు తలవూపాను.

"ఉదయాన్నే చాలా ఎర్లీగా లేస్తాను నేను" అన్నాను.

"ఫర్వాలేదు. నేనూ అంతే" అని "కాఫీ నా, టీనా" అని అడిగాడు.

"కాఫీయే — ఐదున్నరకి చాలు" చెప్పాను.

"అలాగే" అని "విన్నావుగా సుగుణా" అంటూ భార్యని హెచ్చరించి కదిలాడు రాఘవ. ఆమె సన్నగా నవ్వింది. "ఫ్రిజ్‌లో పాలు ఇరవై నాలుగుగంటలూ సిద్ధం. కాఫీకేం ప్రాబ్లమ్ లేదు. ఏ టైమ్‌కైనా రెడీ" అంది.

కొద్ది సేపటుంది. రాఘవ తల్లీ నేనూ మిగిలేము హాల్లో. ఆమె మళ్లీ నా గురించిన వివరాలన్నీ అడిగింది. అమ్మాయి పెళ్లి చేసేశామనీ, ఆమెకొక పిల్లవాడనీ, అబ్బాయి లిద్దరూ చదువుల్లో ఉన్నారనీ చెప్పాను.

"చిన్న వయసులోనే మన వణ్ణే ఎత్తుకున్నందుకు సంతోషం నాయనా" అని ఓ క్షణం ఆగింది. ఆమె మొహం విషణ్ణమైంది. "అందరికీ ఆ అదృష్టం ఉండదు బాబూ. మా గాయత్రికి పెళ్లి చేశాము... కానీ..."

నేను ఉలిక్కిపడ్డాను. సర్దుకుకూర్చుని ఆమెకేసి చూశాను.

"అవును. వైభవంగా జరిగింది పెళ్లి. మూణ్ణెద్దల్లో నే కార్యం కూడా అయింది. నాలుగో రోజు రాత్రే ఆ అబ్బాయి గుండెపోటుతో పోయాడు" చెప్పింది.

నాకు గుండె పిండినట్లయింది. నోట మాట రాలేదు. గాయత్రి సెలయేటి గలగల! ఇంతటి గరళాన్నీ గొంతున పట్టిన స్థితప్రజ్ఞురాలా ఆమె? ఆశ్చర్యపోయా ను!

ఆమె చెప్పుకుపోతోంది. "వాడి వరకూ వాడి సంగతే చూడు. డయాబిటీస్ వుంది. బీపీ వుంది. అల్లుడు పోగానే శుగుణకి హార్ట్ ఎటాక్ వచ్చింది. తట్టుకుంది. పురుగుమీద పుట్రలా ఈ ఇంటి వ్యవహారమంతా ఓ పెద్ద గాథ. బోలెడంత డబ్బు పోశాం. అమ్మినవాడు రిజిస్టర్ చెయ్యడు. నాలుగేళ్లవు తోంది. చివరికేమవుతుందోనని అందరి మనసుల్లోనూ ఒకటే బెంగ. ఆత్మీయంగా మాట్లాడుకునేందుకు మనిషి లేడు. చెప్పొద్దుగా. కోడలు వైపు ఎవరూ లేరు. ఆమె వీడికి షాప్ ఇచ్చిన పెద్దమనిషి కూతురు. వాళ్లదసలు మద్రాసు. మాతోనే ఉండేవాడు. పోయి పదేళ్లయింది. వీటన్నింటికీతోడు ఊరి పరిస్థితి చూశావు గా. ఆ షాపుకి ఎప్పుడేమవుతుందోనని ఒకటే దిగులూ, భయం."

పడుకుని దుప్పటి కప్పుకుంటూ మళ్లీ అన్నది "ఎంతో కష్టపడ్డాడు. ఇంత సంపాదించి ప్రయోజకుడు అయ్యాడు. కానీ, రాఘవకి సుఖం లేదు మూర్తీ నిజం" ఆమె స్వరంలో ఎంతో బాధా, ఆవేదనా! పగిలిన గొంతులో దుఃఖం, మనస్తాపం!

క్షణాల తర్వాత నెమ్మదిగా లేచి వెళ్లి నా గదిలో పడుకున్నాను. ఏవేవో దుష్ట సంఘటనలు మనసులో మెదిలినై. రాఘవ షాప్‌లో నేను చూసిన కొనుగోలుదారు లంతా కళ్లముందు మెదిలారు. హఠాత్తుగా వాళ్ల తిట్లూ, శాపనార్థాలూ నా చెవుల్లో మార్మోగినై. ఆ వెంటనే రాఘవ మాటలూ గుర్తుకొచ్చినై" ఆ తిట్లన్నీ మాకు దీవెనలే!"

నిజంగా అవన్నీ దీవెనలా?

ఆలోచనంతో నాకా రాత్రి సుదీర్ఘంగానే మారింది.


* * *

ఇంతవరకే చెప్పాల్సి ఉంటే, నేనీకథని వ్రాసి వుండేవాడినే కాదు. ఆపైన జరిగింది చెప్తాను.

తెలతెలవారుతుండగా ఇంట్లో ఏదోవిధమైన వాతావరణం చోటుచేసుకుంది. అంతా హడావిడిగా కనిపించింది. అయినా, ఆ హడావిడిలో ఏదో దురూహ్య మైన నిశ్శబ్దం! అందరి మొహాల్లోనూ విషాదం, మనసుల్లో పునాదులు కుంగిపోయిన ఛాయలు, మాట ల్లో నిశ్వాసాల ఎడారి సెగలు!

గుడ్ల నీరు గుడ్ల కుక్కుకుంటూ నిదానంగా చెప్పిందావి రాఘవ తల్లి. "తెల్లవారు ఝామున ఏదో గలాటా జరిగిందిట. మనషాపు కూడా తగలబడిపోయిందిట. గాయత్రీ, రాఘవా — అక్కడే ఉన్నారు."

నేను అవాక్కయిపోయాను! *






## వరుడు కావాలి

తూర్పు పడమర చిత్రం ద్వారా కథానాయికగా జీవితాన్ని ప్రారంభి ంచి, ఆ తరువాత అనేక తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ చిత్రాల్లో నటించిన మాధవి చక్కగా భాషా చిత్రాలన్నా హిందీ చిత్రాలయితే అంతర్జాతీయంగా పేరుతో పాటు నాలుగు డబ్బులూ సంపాదించుకోవచ్చని ఆశపడి హిందీ రంగంవైపు దృష్టి మళ్లించింది. అయితే ఎన్నో హిందీ చిత్రాల్లో ప్రముఖ హీరోల సరసన నటించినా సరైన గుర్తింపు రాకపోవటంతో ఇలా లాభం లేదని హిందీ, తెలుగు రంగాలకు సంబంధించిన ఓ పెద్ద కోటీశ్వరుడి 'వంచన' వేరి డబ్బులు సంపాదించి ఇప్పుడేమో పెళ్లి చేసుకుని విదేశాల్లో స్థిరపడాలని వరుడివే టలో పడిన మాధవి కోరిక తీరుతుందే మో చూడాలి మరి!

వెంకటరావు